తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం 30 ఆగష్టు 2025
పేజీలు : 8



## కరీంనగర్ పట్టణంలో గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 29 (జనంసాక్షి)** శుక్రవారం రోజు కరీంనగర్ పట్టణంలోని టవర్ సర్కిల్, గంజి ప్రాంతాలతో పాటు పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్దకు వెళ్లి స్వామి వారిని దర్శించుకొని రవాణా శాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆ భగవంతుడు ఆశీస్సులతో ఈసారి సమృద్ధిగా మంచి వర్షాలు కురిసాయి.. ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్ననని, ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు సంక్షేమం అభివృద్ధికి ఎలాంటి ఆటంకం లేకుండా జరగాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు జాగ్రత్తగా వ్యవహరించాలని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, గణేష్ ఉత్సవాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై "ప్రగతి"కి కొత్త దారులు

కార్మికుల జీవనంలో వెలుగు నింపనున్న "థ్రిఫ్ట్" పథకం..

నేత కార్మికులకు రుణమాఫీ.. బ్యాక్ బిల్లింగ్ పై ఊరట..

నేతన్నల నిరంతర ఉపాధి కోసం సర్కారు ఉపాయం..



వార్తా మెయిన్ పేజీలో

## మానేరులో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీం

ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ



**గంభీరావుపేట ఆగస్టు 29 (జనంసాక్షి):** ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీంను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎగువ మానేరు వద్ద వాగును మిగతా 9లో

# 5 లక్షల 44 వేల మందికి నిమ్స్ వైద్య సేవలు

నిమ్స్ డైరెక్టర్, డాక్టర్లు, సిబ్బందిని అభినందించిన మంత్రి : ఎమర్జెన్సీ పేషంట్ల విషయంలో నిర్లక్ష్యం తగదు



వార్తా మెయిన్ పేజీలో



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ సత్య ప్రసాద్

ధర్మపురి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల బ్యూరో,ఆగస్టు 29 (జనం సాక్షి)**
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని శుక్రవారం రోజున సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ అకస్మికంగ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు.ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసిన మందులు. (మెడిసిన్) అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులకు ఆదేశించారు.ఆసుపత్రిలో ఎంత మంది పేషంట్స్ అడ్మిట్, డిశ్చార్జ్ అవుతున్నారో అడిగి తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని రోగి లక్షణాలు రికార్డు చేయాలి ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని , సమయ పాలన పాటించాలని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట, తహసిల్దార్ ఎంపీడీ , జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆర్ ఎం ఓ డాక్టర్ రామకృష్ణ,మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి కథనానికి స్పందన


### పరిశీలించిన సబ్ కలెక్టర్

**పెద్ద కొడప్గల్ ఆగస్టు 29 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని వడ్లం గ్రామంలో గురువారం రాజుల కాలం నాటి బురుజు పాక్షికంగా కూలిపోవడంతో జనంసాక్షి పత్రికలో "కూలిన బురుజు... తప్పిన ప్రమాదం.." అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి శుక్రవారం బురుజును పరిశీలించారు. తదుపరి చర్యలకై ఉన్నతాధికారులకు నివేదికను అందజేయడం జరుగుతుందన్నారు. శిథిలావస్థకు చేరిన బురుజును గ్రామస్తుల సహాయంతో తొలగించాలని, ఖర్చు నిమిత్తం ప్రతిపాదనలో పంపవలసిందిగా స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ్, ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.



### కూలిన బురుజు... తప్పిన ప్రమాదం

**పెద్ద కొడప్గల్ ఆగస్టు 28 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని వడ్లం గ్రామంలో రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాజుల కాలంలో నిర్మించిన శిథిలావస్థకు చేరుకున్న బురుజు గోడలు కూలిపోయాయి. కూలిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణం నష్టం తప్పింది. బురుజు కూలి రోడ్డుపై పడడంతో అటుగా వెళ్లే కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
29 Aug 2025 - Page 10
https://epaper.janamsakshi.org/clip/388198

## సీ- గ్రేడ్ ప్రమోషన్లు ఇవ్వాలని ఆపరేటర్లు ఆందోళన




**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 29 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టు ఆపరేటర్లకు సీ- గ్రేడ్ ప్రమోషన్లు ఇవ్వాలని ఆందోళన నిర్వహించారు. శుక్రవారం ప్రాజెక్టు ఆవరణలో ఆందోళన నిర్వహించి ఓసీపీ-3 మేనేజర్ భరత్ కుమార్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఇకనుండి దశలవారీగా ఆందోళనలు తప్పవంటూ నినాదాలు చేసారు, సుమారు 100 మంది ఉండగా, 9 మాత్రమే ఖాళీలు చూపెట్టడం అన్యాయమన్నారు. గతంలో మాదిరిగా బ్యాక్ డేట్‌తోనే ప్రమోషన్ కల్పించాలని కోరారు. రేపు, మాపు అంటూ గుర్తింపు సంఘం, సింగరేణి యాజమాన్యంపై, కాలయాపన చేస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీలతో సంబంధం లేకుండా గ్రేడ్ ప్రమోషన్లు ఇస్తామన్న మాటను సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం మాటను నిలబెట్టుకోవాలన్నారు. లేనియెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో సీ-గ్రేడ్ ఆపరేటర్స్ సాలిగామ మల్లేష్, వేల్పుల తిరుపతిరెడ్డి, నాగార్జున, అరిగెల సత్యనారాయణ, గుర్రం రవి, విజయ్ కుమార్, బండ తిరుపతిరెడ్డి, ఎండి కరీం , కిరణ్, శ్రీకాంత్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన వైకే ఫౌండేషన్ సభ్యులు




యైటింక్లయిన్ కాలని ఆగస్టు 29 (జనంసాక్షి) : గోదావరిఖనికి చెందిన వశిష్క అనే (6) సంవత్సరాల బాలిక అనారోగ్యంతో గోదావరిఖని గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. బాలికకు అత్యవసరంగా ఎ-పాజిటివ్ రక్తం రెండు యూనిట్ల అవసరముందని వైద్యులు తెలిపారని తెలిపారు. వెంటనే బాలిక తల్లిదండ్రులు వైకే ఫౌండేషన్ సభ్యులను సంప్రదించగా అరిగెల వెంకటేశ్, రామక్రిష్ణ అనే ఇద్దరు సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి రక్తదానం చేసి ఆదుకున్నారు. రక్త దానం చేసిన సభ్యులను వైకే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కండెం సురేష్, గౌరవ సలహాదారులు బెల్లంకొండ విజేందర్ రెడ్డి, సభ్యులు శివాజీ, అనిల్, సాయిలు వారిని అభినందించారు.

## టీం గణేష్ మండపంలో కుంకుమ పూజలు



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 29 (జనం సాక్షి) :** పట్టణములోని కుమారస్వా మినగ ర్‌లోని టీం గణేష్ మండపంలో ఘనంగా శుక్రవారం మహి ళలలు కుం కుమ పూ జలు నిర్వహించారు. అర్చ కులు వాసుఆచార్యులు గణపతికి పలు ప్రత్యేక పూజలు నిర్వహి ంచి, ఆనంతరం మహిళ లలు కుంకుమ పూజల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. చిన్నారులు గత ఐదు సంవత్సరాలుగా ఇక్కడ బాలగణపతి ప్రతిష్టాపన చేసి ఇప్పుడు పెద్దగణపతి పెట్టి పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు భక్తులు కొనియాడారు. అలాగే సూమరు 10మంది చిన్నారులు 9రోజులు గణపతి మాల వేసుకొని నియమ నిష్టలతో పూజల్లో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చిన్నారులు నిఖీలేంద్ర, దీపక్, శివ, మధుసాయి, ఆమన్ శర్మ, అఖీలేంద్ర, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## నేడే సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ



**ముస్తాబాద్ ఆగస్టు 30 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లా డుతూన రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి కూటి వేణు, ఈ సందర్భంగా మాట్లా డుతూ సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ మాజీ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నేడే 30వ తేదీన హైదరాబాద్లోని, రవీంద్రభారతి యందు ఉదయం 11.00 గంటలకు జరగనున్నది. ఈ సంస్మరణ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రాజా, సిపిఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ నారాయణ, కామ్రేడ్ సయ్యద్ అజీజ్ పాషా ముఖ్య అతిథులుగా పాల్గొం టున్నారు .సురవరం సుధాకర్ రెడ్డి అంటే ఒక విప్లవం నిరంతరం తను ప్రజల మధ్యలో జీవిస్తూ ప్రజల కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన చరిత్ర సురవరం సుధాకర్ రెడ్డికి ఉంది ఎంతోమంది అనేక విద్యార్థులలో ప్రజలలో చైతన్యవంతం చేస్తూ వ్యవ స్థ కోర్టులు కూర్చుడానికి తన జీవిత కాలమంతా పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటం చేసిన కామ్రేడ్ సురవరం తన చేసిన పోరాటాలు త్యాగాలు స్మరించుకుందాం ప్రజ లు విద్యా ర్థులు మేధావులు అనేక సంఖ్యలో పాల్గొనిఈ కార్యక్రమాన్నివిజయవంతం చేయవల సింది గా కోరుచున్నాము అన్నారు

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలో శ్రీ భాషిత విద్యార్థులు



**ఆర్మూర్, ఆగస్టు 29 (జనంసాక్షి):**నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ఆర్మూర్ శ్రీ భాషిత విద్యార్థులు ఎంపికైనారు.ఈ పోటీల ఎంపిక ఆగస్టు 30 మరియు 31 తేదీల్లో మహబూబ్ నగర్ పాలమూరు యూనివర్సిటీలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీలకు అండర్ 14,16 సంవత్సరాల బాలబాలికలకు నిర్వహించారు. అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పునాదని, భాషిత విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు



**రాయికల్ ఆగస్టు 29 (జనం సాక్షి):**శుక్రవారం హాకీ మాంత్రికుడు ధ్యాంచంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవంను అల్లీ పూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఇందులోభాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞతో పాటు ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ జెండా ఊపి 2కె రన్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పి. డి.కృ ష్ణప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ ను పరిశీలిస్తున్న బిఆర్ ఎస్ పార్టీ నాయకులు



**ముస్తాబాద్ ఆ గస్టు 30 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రం లోని మేజర్ గ్రా మపంచాయతీ ఆవరణంలో ఓటర్ లిస్ట్ ను పరిశీలిస్తున్న ముస్తాబాద్ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, మాట్లాడుతూ కేటీ ఆర్ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల్లో బిఆర్ ఎస్ కార్యకర్తలు ఓటర్ లిస్టును పరిశీలించారు, గ్రామ శాఖ అధ్యక్షులు ముస్తాబాద్ పట్టణ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండీ నర్సింహా రెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు చెవుల మల్లేశం, ముస్తాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరిభరత్, ఓటర్ లిస్టును పరిశీలించడం జరిగింది,

## మోడల్ స్కూల్‌లో విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు

**వీణవంక ఆగస్టు 29 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని ఘన్ముక్ల తెలంగాణ మోడల్ స్కూల్ లో 6వతరగతి నుండి 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్మిషన్ పొందుటకు విద్యార్థులు.టి.సి,తో పాటు సర్టిఫికెట్ లతో పాఠశాలను సంప్రదించగలరని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9908020318, 9642428225.ఫోన్ నెంబర్ల ను సంప్రదించగలరు.



## కాంతి హైస్కూల్లో జాతీయ క్రీడా,తెలుగు భాషా దినోత్సవ సంబరాలు

**ఆర్మూర్,ఆగస్టు 29 ( జనంసాక్షి):**మున్సిపల్ పరిధిలో పెర్కిట్ లోని కాంతి హైస్కూల్లో జాతీయ క్రీడ,తెలుగుభాష దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంతి హై స్కూల్ వ్యవస్థాపకులు ,ప్రిన్సిపాల్ కాంతి గంగారెడ్డి, కరస్పాండెంట్ వేల్పూర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన క్రీడాకారుడిగా ఎదిగినటువంటి ధ్యాన్ చంద్ మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.గ్రాంధిక భాషలో ఉన్న వచనాన్ని వాడుక భాషల్లోకి తీసుకువచ్చి నిత్య వ్యవహార భాషలో ఉన్న అందాన్ని,ఆనందాన్ని తెలియజెప్పిన మహనీయుడు గిడుగు వెంకట రామ మూర్తి పుట్టినరోజును తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం, మహనీయుల స్ఫూర్తితో విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు,ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## గంగమ్మ ఆలయాన్ని ముంచె ఎత్తిన ప్రవాహం



**ముస్తాబాద్ ఆగస్టు 29 (జనం సాక్షి):**ఏడతెర లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎక్కువ మానేరు ఉప్పొంగడంతో ముస్తాబాద్ మండలం రామలక్ష్మపల్లె ఎల్లారెడ్డిపేట మండలం కదిరి గ్రామాల మధ్య ఉన్న వంతెన పై నుంచి మానేరు వాగు భారీగా ప్రహిస్తుంది. దీంతో రెండు రోజులుగా ఇరు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి మానేరు వాగు ఒడ్డున రామలక్ష్మపల్లె ఆవునూర్ తుర్కపల్లి గ్రామాలకు చెందిన దాదాపు వందల ఎకరాల పైన పంట నష్టం ఆయా గ్రామాల రైతులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు,

## ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

**గంభీరావుపేట ఆగస్టు 29 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా మంజూరైన 13 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఈ విద్యా సంవత్సరం నుండి స్థానిక ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించడం జరుగుతుంది. ఈ పాఠశాలల్లోని విద్యార్థులకు బోధించడానికి గాను 13 మహిళా భోదకులు మరియు 13 మంది మహిళ ఆయాలను నియమించాలని గౌరవ జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల అనుమతించారు. అందుకుగాను స్థానికులైన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరనైనది.బోధకులుగా పనిచేయుటకు గల అర్హతలు ఇంటర్మీడియట్ మరియు తత్సమానం పూర్వ ప్రాదమిక లేదా ప్రాదమిక విద్య కోర్సు చేసినవారికి, మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. జీతం 8000ఆయాగా పనిచేయుటకు గల అర్హతలు: 7వ తరగతి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు. జీతం 6000దీనికి వయస్సు నోటిఫికేషన్ నాటికి 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల వరకు ఎస్సీ ఎస్టి, బీసీ హెచ్ డబ్ల్యూ ఎస్ వారికి 5 సంవత్సరాల సడలింపు మాజీ సైనిక ఉద్యోగులకు మూడు సంవత్సరాల సడలింపు మరియు దివ్యాంగులకు 10 సంవత్సరాల సడలింపు స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
దరఖాస్తులు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి గంగారం, ను ఈనెల 30 సాయంత్రం 5 గంటల సంపాదించగలరు.

## స్మార్ట్ అడ్మిషన్



**గంభీరావుపేట ఆగస్టు 29 (జనం సాక్షి):**తెలంగాణ మోడల్ స్కూల్ దమ్మన్నపేట్ లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మరియు ఇంటర్ మొదటి సంవత్సరం లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశం పొందడానికి సోమవారం రోజు స్పాట్ అడ్మిషన్స్ సౌకర్యం కల్పించ బడిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. శ్రీలత తెలిపారు. ఆసక్తి గల వారు సోమవారం రోజు పాఠశాలలో సంప్రదించి స్పాట్ అడ్మిషన్స్ పొందవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.ఇట్టి అవకాశాన్ని మండలం లోని అన్ని గ్రామాల విద్యార్థులు లు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# అధిక వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్



సుల్తానాబాద్,ఆగస్టు 29(జనంసాక్షి) : నిత్యం కురుస్తున్న అధిక వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుల్తానాబాద్ ఎస్సై సిహెచ్ శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం మండలం లో విస్తృతంగా పర్యటించిన అనంతరం మాట్లాడుతూ, మానేరు పరివాహక ప్రాంతం ఉద్విగ్తం గా ప్రవహిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ లోని లోయర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజ లెవరు వాగు దాటే ప్రయత్నాలు చేయవద్దని రైతులు పొలాలకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని ఇసుక కొరకు ట్రాక్టర్లు ఒనర్లు డ్రైవర్లు ఎవరు మానేరు వాగు లోకి వెళ్ళవద్దని అలాగే చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని బర్ల, గొర్ల మేకల కాపర్లు రైతు కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక వర్షాల ద్వారా ప్రాణ ఆస్తి నష్టాలు వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని శిథిల అవస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు నివసించవద్దని మానేరు పరివాహక ప్రాంతం చుట్టుపక్కల ఉన్నవారు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని సూచించారు. ప్రజలు ఎవరు కూడా అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటకు రాకూడదని కోరారు.

## మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సుల్తానాబాద్,ఆగస్టు 29(జనంసాక్షి) : లోయర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న సుల్తానాబాద్ మండల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుల్తానాబాద్ ఎస్సై సిహెచ్ శ్రావణ్ కుమార్,ఎంపీడీవో దివ్యదర్శ నరావు తెలిపారు. ఇసుక కొరకు ట్రాక్టర్లు ఎవరు కూడా మానేరులోకి వెళ్ళకూడదు చేపల వేటకు కూడా ఎవరు వెళ్లకూడదని సూచించారు.కామారెడ్డి నిర్మల్ మెదక్లలో చూస్తున్నాము వర్షాలు ఏ క్షణాన ఎంత ఎక్కువగా వస్తాయో తెలియడం లేదు. క్లౌడ్ బ్లాస్ట్ లాగా వర్షాలు వస్తున్నాయి. కాబట్టి దయచేసి ప్రజలు ఎవరు కూడా అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటకు వెళ్ళవద్దని కోరారు. ఎస్సై శ్రావణ్ కుమార్ మండలంలోని మానేరు నిర్వాహక ప్రాంత నీరుకుల్ల బ్రిడ్జిని సందర్శించారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం




సుల్తానాబాద్,ఆగస్టు 29(జనంసాక్షి ) : హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఖో ఖో కేలో ఇండియా సెంటర్లో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి జిల్లా డివైస్ ఓ సురేష్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ ఒక లెజెండరీ ఫీల్డ్ హాకీ ఆట గాడని, ఆయన తన అద్భుతమైన బంతి నియంత్రణకు ప్రసిద్ధి చెందాడని, అందుకే అతన్ని 'హాకీ విజార్డ్' లేదా 'హాకీ మాంత్రికుడు' అని పిలుస్తారని అన్నారు. ఆయన 1928, 1932,1936 ఒలింపిక్స్‌లో భారతదేశం వరుసగా మూడు బంగారు పతకాలు గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. భారతదేశంలో హాకీకి స్వర్ణయుగంగా పరిగణించబడే కాలంలో, ధ్యాన్ చంద్ తన అద్భుతమైన గోల్స్,ఆట తీరుతో ప్రపంచవ్యాప్తంగా హాకీ క్రీడాకారుడిగా ప్రాచుర్యం పొందాడు. ఆయన జయంతి అయిన ఆగస్టు 29న భారతదేశంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, ఖో ఖో కేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, ప్రణయ్, సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయ డైరెక్టర్‌ను సన్మానించిన పాత్రికేయులు



సుల్తానాబాద్,ఆగస్టు 29(జనంసాక్షి) : మండల కేంద్రానికి చెందిన సామల యమున – హరికృష్ణ ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్గా ఎన్నిక కావడంతో స్థానిక పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం వారి నివాసంలో పాత్రికేయులు పెగడ చందు, న్యాతరి శ్రీనివాస్, ఓంకార్, మంథని రమేష్, సామల రాజేంద్రప్రసాద్ లు బోకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామల యమునకు డైరెక్టర్ పదవి పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డు ధ్వంసం అయినా పట్టించుకోరా

### బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్




సుల్తానాబాద్,ఆగస్టు 29(జనంసాక్షి) : మండలంలోని రేగడి మద్దికుంట అను బంధ గ్రామం దుబ్బ పల్లె వద్ద వారం రోజుల క్రితం పైపులు పగిలి ఆర్ అండ్ బి రోడ్డు ధ్వంసం ఐ ప్రైవేట్ బస్సుతో పాటు ఆర్టీసీ బస్సు ధ్వంసం అయిన రోడ్డు గుంతలో పడిపోగా జెసిబి సహాయంతో బయటకు తీయడం జరిగిందని ఇప్పటివరకు ధ్వంసం అయిన రోడ్డును మరమ్మత్తులు చేయించిన దాఖలాలు లేవని జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎంపీడీవో తదితరుల దృష్టికి తీసుకు పోయినట్లు తెలిపారు. రోడ్డు ధ్వంసం కావడంతో రేగడి మద్దికుంట నుండి పెద్దపల్లి వెళ్లే ప్రయాణికులు విద్యార్థులు ఉప్పర పల్లె నుండి రేగడి మద్దికుంట వరకు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు మరమ్మతులు చేయాలని మల్యాల సంజీవ్ కుమార్ గౌడ్ కోరారు.

## ప్రజా సమస్యలు చెబితే, డబ్బులు ఇవ్వండి అభివృద్ధి చేస్తామంటారా



- మున్సిపల్ కమిషనర్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా
- జమ్మికుంట పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు కొలకాని రాజు

జమ్మికుంట, ఆగస్టు 29 (జనం సాక్షి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గత మూడు నెలలుగా వరద ముంపు ప్రాంతాల్లో చర్యలు చేపట్టాలని వివిధ రూపాల్లో నిరసన తెలిపిన మున్సిపల్ కమిషనర్ పట్టించుకోలేదని ,నిర్లక్ష్యంగా వ్యవహరించారని బిజెపి పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు అన్నారు. ఈ సందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ నిన్న ఉదయం రెండు గంటల వర్షానికి అంబేద్కర్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలలో కొన్ని ఇళ్ళలోకి వరదనీరు చేరుతుంటే వరద ముంపు భాదితులు ఫోన్ చేసిన కమిషనర్ లిఫ్ట్ చేయడం లేదని బాధితులు తన దృష్టికి తీసుకురాగా స్పందించి కమిషనర్ కు ఫోన్ చేస్తే స్పందించలేదని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు అన్నారు.వరద ముంపు భాదితులు పెట్టిన వీడియోలు వివిధ ప్రెస్ గ్రూపులో నేను పోస్ట్ చేయగా ఆ వీడియో చూసిన కమిషనర్ నాకు ఫోన్ చేసి నిర్లక్ష్యంగా మాట్లాడుతూ నువ్వు డబ్బులు ఇవ్వు అభివృద్ధి చేస్తా అంటూ వ్యంగ్యంగా మాట్లాడాడని, దానికి నిరసనగా మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేసి ధర్నా చేయడం జరిగిందన్నారు. కమిషనర్ మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని అతనికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కమిషనర్ బయటకు వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసామన్నారు.అలాగే గత సంవత్సరం, ఈ సంవత్సరానికి ముందే రెండు సంవత్సరాల పన్ను వసూలు చేసి రాష్ట్రంలోనే పన్ను వసూలు లో మొదటి స్థానంలో నిలిచిందని మూడు కోట్ల రూపాయలు పారితోషికం తీసుకోని గొప్పలు చెప్పుకొంటున్న కమిషనర్,ఈ మూడు నెలలుగా ఒక్క రూపాయి కేటాయించి కొత్తగా కాలువలు నిర్మించ లేరా అని ఎద్దేవా చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో అభివృద్ధి చేయడం నీకు ఇష్టం లేదా, లేక కమిషన్లు వచ్చే పనులే చేస్తారా అని నిలదీసారు.నిన్న మీరు ఫోన్ లో డబ్బులు ఇవ్వు పనులు చేస్తా అని అడగడం, నువ్వు అధికారివా, లేక రాజకీయ నాయకుడివా అని అన్నారు. నీకు అభివృద్ధి పనులు కావాలంటే ఆఫీసులో కూర్చోవడం కాదు, ప్రభుత్వం దృష్టి కి తీసుకు పోవాలని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ని కలిసి నిధులు తెచ్చుకోవాలని సలహా ఇచ్చారు.ఇప్పటికైనా ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ఇంకా ప్రజలను కలుపుకుని ప్రజా ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమాదేవి,దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, బచ్చు శివన్న, మురికి మహేష్, ఉడుగుల మహేందర్, బొజ్జ శరత్, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, రాచపల్లి ప్రశాంత్, బూరుగుపల్లి రాము, శనిగరపు రవి, విజిగిరి రవిందర్, శ్రీవర్ధి ప్రవీణ్,యాంసాని సమ్మయ్య, కురిమిల్ల అశోక్, ఆకుల పోచయ్య, మ్యాదరి శంకర్, విజేందర్, మంథని అశోక్, గుర్రం పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో

### వరద బాధితులకు కాంగ్రెస్ నాయకుల బాసట

బోధన్, ఆగస్టు 29 ( జనంసాక్షి ) : భారీ వర్షాలు శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ తో ముంపుకు గురైన వరద బాధితులకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు బాసటగా నిలిచారు. టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, మందర్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి, కాంగ్రెస్ నాయకులు అల్లె రమేష్, అల్లె జనార్ధన్, ఇల్తెపు శంకర్, ఖాజాపూర్ అశోక్ లు పునరావాస కేంద్రాలకు రెవెన్యూ అధికారులు తరలించిన వరద బాధితులకు అన్నదానం చేశారు. బోధన్ నియోజకవర్గంలో ముంపుకు గురైన గ్రామాలతో పాటు పంట నష్టంపై ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో, కాంగ్రెస్ నాయకులతో ఫోన్ లో వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు వారికి పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు.



## కృష్ణవేణి హై స్కూల్ లో క్రీడా, తెలుగు భాషా దినోత్సవం




**రుద్రంగి ఆగస్టు 29 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శుక్రవారం ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థికి క్రీడల పట్ల ఆసక్తి ఉండాలని దాని వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని అన్నారు.అదేవిధంగా గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని ఏడు, ఎనిమిది, తొమ్మిదవ తరగతి విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులకు రెండు నిమిషాలు ఏదో ఒక అంశంపై ఒక్క ఆంగ్ల పదం వాడకుండా కేవలం తెలుగులోనే మాట్లాడే ఉపన్యాసం పోటీని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, విజయ్ చందర్, సునీల్, రమేష్, సృజన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్ లు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందిస్తాం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథనిలోని రావుల చెరువు కట్ట గణేశ్ మండపంలో శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గణపతి హెూమము లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని గణేష్ హెూమంలో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి పథకాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా.. దుష్టశక్తులను తరిమి వేసి ప్రభుత్వాన్ని ముందుకు నడిపే విధంగా చూడాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రంలో అనుకోకుండా భారీ వర్షాలు కురవడం వల్ల ఉత్తర తెలంగాణలో కొన్ని జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లిందని, అదేవిధంగా పంట పొలాల్లో నీరు చేరి రైతాంగం నష్టపోయిందని, నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వపరంగా పరిహారం చెల్లించి ఆదుకుంటామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**వేములవాడ, ఆగస్టు 29 (జనంసాక్షి):** వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాజారత్నం మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయ బృందం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ (పిడి) హమీద్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, కట్ట రవీందర్, కోటేశ్వర్, సలాం, బాలకిషన్, చంద్రమౌళి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినిమా హీరో నాగార్జున 66వ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 29 (జనం సాక్షి):**తెలుగు సినిమా హీరో అక్కినేని నాగార్జున 66వ జన్మదిన వేడుకలను శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్లో నాగార్జున అభిమాని డాన్ రమేష్ ఆధ్వర్యంలో అభిమానులు కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాన్ రమేష్ మాట్లాడుతూ తెలుగు సినిమా ఇండస్ట్రీలో నూతన దర్శకులను ప్రోత్సహిస్తున్న మంచి మనసున్న వ్యక్తి నాగార్జున అని,రానున్న రోజుల్లో ఎన్నో మంచి సినిమాలు చేస్తూ గొప్ప పేరు ప్రతిష్టలు పొందాలని, అలాగే ఆయన ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుళ్లను కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అంజి, తాటిపల్లి సునీల్ కుమార్, వడ్లూరి భాస్కర్, ఎల్క పెల్లి రాజేష్, రామంచ శ్రీకాంత్, పొనగంటి సురేష్, కుమార్, ప్రశాంత్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## కెటిఆర్‌ని బుద్ది మానుకో :కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం



**గంభరావుపేట ఆగస్టు 29 (జనం సాక్షి)** :కేంద్రంలో మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో శుక్రవారం రోజు అత్యవసర పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, బీసి అదికార ప్రతినిధి పర్శ హన్మండ్లు గారు హాజరైనారు, ఈ సందర్భంగా మాట్లాడుతు నిన్న జరిగిన నర్మాల సంఘటనలో కేటీఆర్ మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు, లింగన్నపేట గంభీరావుపేట మధ్యలో ప్రవహిస్తుంది నదిపై వంతెన గత ప్రభుత్వం బి.ఆర్.ఎస్ కేటీఆర్ అద్వార్యంలోనే కూల్చివేశారన్న సంగతి మీకు తెలియదా అని ఘాటుగా ప్రశ్నించారు,నర్మల అప్పర్ మానేరు డ్యాంకు మీరు చేసిన ఘన కార్యమేందో తెలుపుతారా అంటు మండిపడ్డారు,సిరిసిల్ల నియోజక వర్గం ఎమ్మెల్యే అయి ఉండి ఇంతవరకు మీరు చేసిన అభివృద్ధి శూన్యమని వ్యాఖ్యానించారు, అభివృద్ధి పేరిట గత పదిహేళ్లుగా ఈ రాష్ట్ర ప్రజలను వంచించి మోసం చేసిన ఘనత బి.ఆర్.ఎస్ పార్టీదేనన్నారు, రాష్ట్ర ప్రయోజనాల కంటే కేటీఆర్ కు వచ్చే కమిషన్ లే ముఖ్యమని భావించిన నీచమైన ఆలోచన పరులు కేటీఆర్ అని వాక్యాన్నించారు,ఇకనైనా ప్రజలతో మమేకమై ప్రజల యోగ క్షేమాలు తెలుసుకొని ఇక్కడి అభివృద్ధి కోసం పనిచేయలన్నారు,లేదని మొండిగా ప్రవర్తిస్తే ఈ ప్రాంత వాసులు ఎక్కడికక్కడ అడ్డుకొని కేటీఆర్ ను నిలదీస్తారని ఎక్కడా ప్రజలు తిరుగనివ్వరని ఘాటుగా విమర్శించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, డైరెక్టర్ ఎడ బోయిన ప్రభాకర్, రాజనర్సు పార్టీ సోషల్ మీడియా శంకర్, పార్టీ సీనియర్ నాయకులు లచ్చయ్య, బంగ్లా రాజు గౌడ్, ప్రవీణ్ రాజశేఖర్ నాంపల్లి, నర్సయ్య, రామచంద్రారెడ్డి, ప్రసాద్ రావు మల్లయ్య యాదవ్, ప్రసాద్, మహేష్ ప్రవీణ్ ,బాబు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మిక సమస్యలు పరిష్కరించాలని జిఎం ఆఫీస్ ముందు టీబీజీకేస్ ధర్నా



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 29 (జనంసాక్షి) :** సింగరేణి కార్మిక సమస్యలు పరిష్కరించాలని టీబీజీకేస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్జీ-2 జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం గా డివిజన్ ఉపాధ్యాక్షుడు అయిలీ శ్రీనివాస్ మాట్లా డుతూ... సింగరేణి సంస్థ 2024-25 సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాలు వెల్లడించడంతోపాటు పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం అసాధారణ జాప్యం చేస్తుందని, సింగరేణి సంస్థలో మునుపెన్నడూ లేని విధంగా రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి, కార్మికుల రక్షణ, సంస్థ ఆస్తులను కాపాడుతూ కొత్త బొగ్గు గనులను తీసుకురావడానికి కృషి చేయవలసిన బాధ్యతలను విస్మరించింది. అందుకు విరుద్ధంగా అధికార పార్టీ ఎమ్మెల్యేల కార్యాలయాల వద్ద సింగరేణి అధికారులు పడిగాపులు కాస్తున్నారని, ఇది అత్యంత గర్హనీయమైన చర్య. ఇప్పటికైనా సంస్థ భవిష్యత్తును, కార్మికుల మనోభావాలను గమనించి నడుచుకోవాలన్నారు. కార్మికుల హక్కులను కాపాడటం, సాధించడంలో గుర్తింపు సంఘం ఏఐటియూసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న యాజమాన్యానికి వంత పాడుతూ కాలక్షేపం చేస్తున్నారన్నారు. వెంటనే వాస్తవ లాభాలపై 35శాతం వాటాను ప్రకటించాలని, కార్మికులకు ఆదాయపుపన్ను రద్దు చేయాలి, అలవెన్స్ లపై ఆదాయపన్ను యాజమాన్యమే చెల్లించాలన్నారు. అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డ్‌కి వెళ్లే కార్మికులందరిని అన్‌ఫిట్ చేయాలని, 24నెలల సర్వీస్ కాలపరిమితిని 36 నెలలకు పెంచాలన్నారు. ఈ పలు సమస్యలన్నింటిపై ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భేతి చంద్రయ్య, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కోటి నలభై లక్షల తో నూతన తరగతి గదుల భవనాలకు శంకుస్థాపన



**సుల్తానాబాద్,ఆగస్టు 29(జనంసాక్షి) :** సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన గదుల నిర్మాణానికి శుక్రవారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గత కొన్ని సంవత్సరాలుగా శిథిలవస్థలో ఉన్న పాత భవనాలను కూల్చివేసి దాని స్థానంలో కోటి నలభై లక్షల తో నూతన భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకోవడానికి వెసులుబాటు ఏర్పడుతుందని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ బి జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, ఎంపీడీవో దివ్యదర్శనరావు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, ప్రధానోపాధ్యాయులు రత్నారెడ్డి, వీణ, శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు పన్నాల రామన్న, మాజీ ఎంపిటిసి మండల రమేష్, చిలుక సతీష్, ఆబ్బయ్య గౌడ్, పడాల అజయ్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, కోట శ్రీనివాస్, తోర్రి కొండ ప్రభాకర్, అమీర్ శెట్టి రాజలింగం, తిరుపతి, ముస్త్యాల రవీందర్, సీనియర్ కాంగ్రెస్ యువ నాయకులు దాసరి సతీష్,పల్ల సురేష్, ఆరేపల్లి కిరణ్, దున్నపోతుల రాజయ్య,కుమార్ కిషోర్, మోబిన్, చింతల రాజు, రఫిక్, గరిగే శ్రీనివాస్, నన్ను, విద్యార్థులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలవాలి



**వీణవంక ఆగస్టు 29 (జనం సాక్షి)** వీణవంక భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం భారతీయ జనతా పార్టీ వీణవంక మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో బూత అధ్యక్షులు కార్యదర్శులు సమావేశం ఈ సమావేశానికి ముఖ్య అతిథి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎలక్షన్స్ లో భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లు గెలిచి మండలంలో జెడ్పిటిసి ఎంపీపీ కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు వచ్చేనెల 3తేదీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పర్యటన ఉన్న సందర్భంగా బూతు అధ్యక్షులు కార్యదర్శి ఆ సమావేశానికి పెద్ద సంఖ్యలోపాల్గొని ఆ సమావేశం అనంతరం గ్రామాలలో మన పార్టీ పిలుపుమేరకు మన కేంద్ర ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నరసింహరాజు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి,మాజీ మండలం అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు అడిచర్ల రాజు,ముత్యాల రవీందర్,వెంకటేష్,పెద్ది మల్లారెడ్డి,కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, ఎల్లగౌడ్,కొండల్ రెడ్డి,మహాకాళి శ్రీనివాస్,దాట్ల వీరాస్వామి,లింగ రెడ్డి,కొలిపాక వెంకటేష్,బొబ్బల శ్రీనివాస్ రెడ్డి,స్వామి,మేకల సమ్మి రెడ్డి, అమృత ప్రభాకర్,సిలివేరు రాజు,వరుకోలు రాజు,బూతు అధ్యక్షులు మోటం శ్రీనివాస్, సంతోష్,అశోక్,యాదగిరి,సురేష్, విజయ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, రాజిరెడ్డి, ఓదేలు, నాని, శ్రీనివాస్,రమణారెడ్డి,సమ్మయ్య తోడేటి శ్రీనివాస్,రాజు పోతారవేణి శ్రీనివాస్,మడ్డి సతీష్, కొండల్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# నీట మునిగిన పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని గోదావరి నది వరద ప్రవాహాన్ని, నీట మునిగిన పంటలను శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిరిపురం గ్రామ సమీపంలోని పార్వతీ బ్యారేజీ దిగువ ఉన్న ప్రాంతాలను పరిశీలించామని, బ్యారేజీ గేట్లు మొత్తం ఎత్తి ఉన్నా గోదావరినది పోటు కమ్మి పొలాలు.. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల పొలాలే మునిగిపోయాయని అన్నారు. బ్యారేజీలు వృధా అని, బ్యారేజీల నీళ్ల వల్లే పంట పొలాలు మునిగిపోయి రైతులు నష్టపోతున్నారని మాట్లాడే వారు ఈనాడు బ్యారేజీ గేట్లు ఎత్తి ఉన్నా, ఒక్క చుక్క నీరు ఆపకుండా ఎలా మునిగిపోయాయో సమాధానం చెప్పాలన్నారు. ఒకప్పుడు ఖానాపూర్ శివారులోని బండలమడుగులో తనకు నాలుగు ఎకరాల భూమి ఉండేదని, గోదావరి పోటు కమ్మి అందుపెట్టితే ఆ అండుల్లో తన తండ్రి నువ్వులు పండించాడని, అందుభూమిలో పంటలు పండించిన చరిత్ర ఇక్కడి రైతులకు ఉందని చెప్పారు. ఆనాడు ఈ ప్రాంత రైతాంగానికి ఏ కష్టం రాకుండా మాజీ సీఎం కేసీఆర్ ప్రాజెక్టు కట్టడంతో పాటు కరెంటు, నీళ్లు, ఎరువులు అందించి మూడు పంటలు పండించే దిశగా ప్రయాణించేలా చేశారని గుర్తు చేశారు. మంథని నియోజకవర్గంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఈ ప్రాంత ప్రజలు, రైతులు సంతోషంగా ఉంటారనేది నేటి పరిస్థితులే సాక్ష్యమని ఆయన అన్నారు.

## ఘనంగా బలరామ జయంతి- రైతు దినోత్సవం




**రాయికల్ ఆగస్టు 29(జనం సాక్షి):**రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద భారతీయ కిషన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరామ జయంతి... రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాముని చిత్రపటానికి పూలమాలలు వేసి... జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జోనల్ అధ్యక్షులు రావుల లింగారెడ్డి మాట్లాడుతూ భగవాన్ బలరాముడు వ్యవసాయానికి అధిష్టాన దేవత. భగవాన్ బలరాముని చేతిలో నాగలి, ముసలము (రోకలి బండ) ఆయుధం గా ఉంటాయి. భగవాన్ బలరాముని వంశస్తులు భూ సంపదను పెంచి పోషిస్తూ రక్షించే వారు. భగవాన్ బలరాముడు స్వయంగా గో ఆధారిత వ్యవసాయం చేసి, పండించిన ఆ పంటలను ముసలము (రోకలి బండ) ద్వారా, ఆహారముగా వినియోగించు కోవడానికి అనుకూలంగా తయారు చేయడం వల్ల, ఆ ధాన్యం విలువ పెరిగి, రైతులకు అధిక ఆదాయం వచ్చేది. దీనినే లిపండించిన పంటకు విలువ జోడించడంలి అంటాము. అందువల్ల నే మనం భగవాన్ బలరాముడు పుట్టినరోజున లిరైతు దినోత్సవంలి జరుపుకుంటాము అన్నారు. ఈ కార్యక్రమం లో భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా విద్యుత్ ప్రముఖ్ తిరుమల శంకర్ , రైతులు ఏద్దండి లింగారెడ్డి, పాతూరి లింగారెడ్డి, కుర్మా మల్లారెడ్డి, గన్నవరం గంగాధర్, తోకల నరేష్, ఆకుల మహేష్, వట్టిమళ్ళ శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనులు ప్రైవేటు వ్యక్తులా ఎమ్మార్వో తీరుపై ప్రజల అసహనం

**ఆర్మూర్,ఆగస్టు 29 (జనంసాక్షి)**ప్రజలకు అందాల్సిన సేవలు ఆలస్యం కావడం.అధికార దుర్వినియోగం.ప్రజల నుంచి లంచాలు తీసుకోవడం,పనులను అక్రమంగా పూర్తి చేయడం ఆలూరు తాసిల్దార్ కార్యాలయంలో పరాకాష్టకు చేరినట్లు ఇటీవలే బట్టబయలైంది. ప్రభుత్వ పనులు ప్రైవేటు వ్యక్తులు చేయడంతో ఎమ్మార్వో తీరుపై ప్రాంత ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగుతున్న వారిని కాదని కొందరు ప్రైవేట్ వ్యక్తులతో పని చేయించడం అంతర్యం ఏమిటో అర్థంకాకుండా పోయింది.రెవెన్యూ సదస్సులు, భూభారతి నోటీసులను రైతులకు ఇవ్వడానికి ప్రవేట్ వ్యక్తులను వాడుకున్నామని ఎమ్మార్వో చెప్పడం కాస్త విడ్డూరంగా ఉంది.ఇద్దరూ వీఆర్ఏలు ఆపై అధికారులు ఉన్న ప్రవేట్ వ్యక్తులు తల దురిస్తేనే పనులు జరుగుతాయా అని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి పనిలో మట్టి అంటకుండా ఉండేందుకే గ్రామానికి చెందిన వారిని ప్రైవేట్ వ్యక్తులుగా మలుచుకుని ఎమ్మార్వోలు మారిన పనులు సజావుగా సాగేవని పుకార్లు రేకెత్తిస్తున్నాయి.ఇటీవల జరిగిన సంఘటనలో పాత్రధారులు,సూత్రధారులు ఎవరో సబ్ కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రాంత ప్రజలు కోరుతున్నారు.




# వైకుంఠ రథాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మునిసిపాలిటీలో సిడిపి రూ. 48 లక్షల నిధులతో కొనుగోలు చేసిన వైకుంఠ రథం, ఫ్రీజర్ బాక్స్ ను మంథని గాంధీ చౌక్ లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. మంథని మున్సిపాలిటీ ప్రజలకు.. చివరి మజిలీలో ఇబ్బందులు కలగ కుండా ఉండేందుకు ఈ వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డిఓ సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ తో పాటు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలని ఆధ్వర్యంలో శుక్రవారం ప్రఖ్యాత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ జీవిన్ చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నాము . సభ అధ్యక్షత మ్యాజిక్ రాజా వహించగా ఈరోజు కోల్ ఇండియా,జాతీయ, రాష్ట్ర ,జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న ముకేష్ కుమార్, కె ఎల్ ఎన్ ప్రసాద్, బి సదానందం,అగ్గి నాగరాజు,సారం చంద్రశేఖర్,పుల్లయ్య , అఖిల్ హాకీ మరియు ఇతర క్రీడాకారులను సన్మానించుకోవడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ.. క్రీడలు మన ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, క్రమశిక్షణ, జట్టు భావన, ఓటమిని ఓర్పుతో స్వీకరించడం నేర్పిస్తాయి. మనమంతా క్రీడాస్ఫూర్తిని మన జీవితంలో భాగం చేసుకోవాలి.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మనమందరం క్రీడలను జీవితంలో భాగం చేసుకోవడం, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగడంతో పాటు ఓటమి ఒక పాఠం, గెలుపు ఒక ప్రేరణ గా తీసుకొని ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కో ఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్,కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, ఉపాధ్యక్షులు కేశవ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, లొంక కేసారం మాజీ సర్పంచ్ మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన సీపీఐఎం పార్టీ నాయకులు



**బోధన్, ఆగస్టు 29 ( జనంసాక్షి ) :** గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా శుక్రవారం సిపిఐఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించారు. బోధన్ మండలంలోని మినార్ పల్లి, సంగం, భవానీ పేట్, సాలూర మండలంలోని ఖాజాపూర్, హున్స, మందర్న, సిద్ధాపూర్, తగ్గెల్లి, బిక్నెల్లి, ఖండ్ గావ్ తదితర గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎం పార్టీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు. మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వరద బాధితులకు తక్షణమే ఆదుకొని, వీటిపైన జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సందర్శించి నష్టపరిహారాన్ని లెక్కించి నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రతి ఎకరానికి నష్టపరిహారం చెల్లించాన్నారు. ఇండ్లు కూలిపోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లలో ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు ప్రతి కుటుంబానికి 40000 రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి మటపతి గంగాధరప్ప, సిపిఐఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు ఏశాల గంగాధర్, ఏరియా కమిటీ సభ్యులు కుప్రియాల బాలయ్య. పార్టీ నాయకులు పత్తి ఎల్లయ్య పేటపోశెట్టి. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు తలారి సంజయ్ మంగేష్. దాసి గోపి హనుమంతరావు, వంగలపూడి శ్రీనివాస్ యేశాల రాజు, ఎర్రం పెద్ద సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ కాకతీయ పనులతో చెరువులు కుంటలు నిలదొక్కుకున్నాయి : మాజీ జెడ్పిటిసి



**సదాశివ నగర్ ఆగస్టు 29 ( జనం సాక్షి,)** మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువును మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు మరియు నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వంశీ త్యావర్, మహమ్మద్ జావీద్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ ఇఫ్టకార్ నీటి ప్రవాహ వేగాన్ని వరద ఉధ్రుతిని పరిశీలించారు. భారీ వర్షాలను ఉద్దేశించి మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు మాట్లాడుతూ గతంలో చెరువులను మిషన్ కాకతీయ పథకంలో మండలంలోని అన్ని గ్రామాల చెరువులు కుంటలు పరిశీలించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూంపల్లి గ్రామంలో రైతులు తమ పంట పొలాలకు రెండు పంటలకు నీరు కావాలని అలుగు పక్కనున్న కాలువను స్వయంగా ఈరోజు మరమ్మత్తు చేసుకున్నారు. రైతులు కూడా అధి కారులకు ఆ విధంగా సహాయ సహకారాలు అందిస్తే అన్ని చెరువులు కుంటలు నీటితో కలక ల్లాడుతాయి అన్నారు. కార్యక్రమంలో బీసీ జిల్లా నాయకుడు కళాలి సాయ గౌడ్, మోషన్ పూర్ దత్తన్న, కుప్రియల్ మాజీ గ్రామంఅభివృద్ధికమిటీచాకలిలింగం తదితరులు పాల్గొన్నారు.

# రైతులు శాపనార్థాలు పెడుతుంటే గొప్పలా

### టీఆర్ఎస్ మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 29, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఓ వైపు యూరియా లేక, కరెంట్ కోతలు, ఎరువులు లేక రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శాపనార్థాలు పెడుతుంటే తమ ప్రభుత్వ గొప్పలు కాంగ్రెస్ నేతలు చెప్పుకోవడం సిగ్గు చేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి అన్నారు. గంభీరావుపేట మండలం సింగసముద్రం వద్ద శుక్రవారం కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రైతుల పక్షాన నిత్యం ఆలోచించేది బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అన్నారు. ఇటీవల సింగసముద్రంకు వచ్చే కాల్వ పూడిక తీత పనులను చేయించింది కేటీఆర్ అనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు తమ స్థాయిని మించిన విమర్శలు చేస్తున్నారన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్ మాట్లాడుతూ సింగసముద్రం మత్తడి దూకుతున్న, రైతులు సంతోషంగా ఉన్న విషయం తెలుసుకుని దాన్ని సొమ్ము చేసుకునేందుకు అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే మిషన్ కాకతీయ పథకంలో అన్ని చెరువులను బాగు చేసిన చరిత్ర గుర్తుంచుకోవాలన్నారు. సకాలంలో ఎరువులు ఇవ్వకుండా సింగసముద్రం వద్దకొచ్చి ఫోజులు కొడుతున్నారన్నారు. మల్కపేట కాల్వ నీళ్లు కూడా విడుదల చేయాలని పదేపదే కాంగ్రెస్ నాయకులకు రైతులు మొరపెట్టుకున్నా స్పందించలేదన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 48 గంటల గడువులో నీటిని విడుదల చేయాలని ఇచ్చిన హెచ్చరికతో బేంబేలెత్తి విడుదల చేశారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు గుల్లపల్లి నర్సింహారెడ్డి, కళ్యాణనాయక్, ఇల్లెందుల శ్రీనివాస్‌రెడ్డి, వంగ శివరాములు, బొమ్మనవేణి సత్యం, రామ భీమేశ్వర్, మొడుసు దేవరెడ్డి, వరద అనిత్‌లు పాల్గొన్నారు.

## కోటి నలబై లక్షల తో నూతన తరగతి గదుల భవనాలకు శంకుస్థాపన

### హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,ఆగస్టు 29(జనంసాక్షి) :** సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన గదుల నిర్మాణానికి శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గత కొన్ని సంవత్సరాలుగా శిథిలవస్థలో ఉన్న పాత భవనాలను కూల్చివేసి దాని స్థానంలో కోటి నలబై లక్షల తో నూతన భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకోవడానికి వెసులుబాటు ఏర్పడుతుందని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ బి జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, ఎంపీడీవో దివ్యదర్శనరావు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, ప్రధానోపాధ్యాయులు రత్నారెడ్డి, వీణ, శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు పన్నాల రామన్న, మాజీ ఎంపిటిసి మండల రమేష్, చిలుక సతీష్, ఆబ్బయ్య గౌడ్, పడాల అజయ్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, కోట శ్రీనివాస్, తోర్రి కొండ ప్రభాకర్, అమీర్ శెట్టి రాజలింగం, తిరుపతి, ముస్త్యాల రవీందర్, సీనియర్ కాంగ్రెస్ యువ నాయకులు దాసరి సతీష్,పల్ల సురేష్, ఆరేపల్లి కిరణ్, దున్నపోతుల రాజయ్య,కుమార్ కిషోర్, మోబిన్, చింతల రాజు, నన్ను,విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హరిపురంలో పత్తి పంటను పరిశీలించిన ఏవో



**ముత్తారం ఆగస్టు 29(జనంసాక్షి)** గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షా లకు వ్యవసాయ అధికారి అనూష ఏ ఈవో హారిక కలసి శుక్రవారం రోజు న ముత్తారం మండలం హరిపురం గ్రామంలో పత్తి పంటను క్షేత్రస్థా యిలోకి వెళ్లి పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా అకాల వర్షాలకు పత్తి పంటలో నీరు ఆగినట్లు అయితే పంట చేనులో మురికి నీరు ఆగకుండా బయటికి పంపించాలని ఏవో రైతులకు సూచించారు. అంతేకాకుండా పంటలో తెగులు రాకుండా ముందస్తుగా ఆఫ్ సిక్లోరాయిడ్ మూడు గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి మొక్కలకు మొదట నేలపై పోసుకోవాలని అన్నారు. అదేవిధంగా నీటిలో కరిగే మల్టీకే 13-0-45ని ఐదు నుండి పది గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పత్తి పంటలో పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

## తెలుగు భాష దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 29, (జనంసాక్షి) :** ఎల్లారెండ్డిపేట మండల ంలోని బొప్పాపూర్ గ్రామంలో గల జ్ఞాన దీప్ పాఠశాలలో శుక్రవారం తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాన్ని కరెస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులకు, వ్యాయామ ఉపాధ్యా యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ మిట్టపల్లిలక్ష్మినారాయణ,ఏవో ఇంచార్జ్ స్వామి, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కందకుర్తి, తాడ్ బిలోలి గ్రామాలను సందర్శించిన జిల్లా పోలీస్ కమిషనర్



**బోధన్, ఆగస్టు 29 ( జనంసాక్షి ) :** గత రెండు రోజుల నుంచి భారీగా కురుస్తున్న వర్షాలకు నిజాంసాగర్ కెనాల్ నుంచి అదే విధంగా మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు గోదావరి ప్రాంతం నుంచి భారీగా వరదలు వస్తున్న సందర్భంగా కందకుర్తి గోదావరి బ్రిడ్జి, పుష్కర ఘాట్లను, వరద ప్రాంతాలను శుక్రవారం నిజామాబాదు జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య పరిశీలించారు. కందకుర్తిలో గల ఎగువన నిజాంసాగర్ కెనాల్ నుండి భారీగా వస్తున్న వరద ప్రవాహం వలన కందకుర్తి గోదావరి బ్రిడ్జి గోదావరి బ్రిడ్జి నుంచి భారీగా వస్తున్న వరద కందకుర్తి చుట్టుపక్కల ప్రాంతాలను ముంపుకు గురైన దానిని మరియు చుట్టు పక్కల వరద ప్రాంతాలను పర్యవేక్షించారు. అదేవిధంగా వరద నీరు తాడ్ బిలోలిలోని దగ్గర్లో గల బైంసా నుంచి బాసర బోయ రోడ్డుపై నుంచి వరద నీరు పారుతున్న దాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, రానున్న రెండు, మూడు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. అత్యవసర సమయంలో సంబంధిత రెంజల్ పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 సంప్రదిం చాలన్నారు. ఏదైనా కూలిపోయే స్థితిలో గల ఇళ్ళను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలైన గవర్నమెంట్ స్కూల్లో వాళ్లను షెల్టర్ తీసుకోవాలని చెప్పేసి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, రెంజల్ ఎస్ ఐ కె. చంద్ర మోహన్, మండల తహశీల్దార్ సావన్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్డం హై స్కూల్ లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**రాయికల్ ఆగస్టు29 (జనం సాక్షి):** రాయికల్ పట్టణంలోని విజ్డం హై స్కూల్ లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి ని పురస్కరించుకుని జాతీయ క్రీడాదినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి పాల్గొని వివిధ రకాల క్రీడల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శారీరకంగా మరియు మానసికంగా ధ్రుడంగా ఉండడానికి దోహదపడతాయని, మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడలో అంత్యంత ప్రతిభతో ఒలింపిక్స్ లో దేశానికి స్వర్ణ పథకాలు సాధించారని, ఎటువంటి ప్రలోబాలకు లొంగకుండా ధ్యాన్ చంద్ దేశం కోసం తన క్రీడాజీవితాన్ని అంకితం చేశారని,అదే విధంగా నేటి విద్యార్థులు, యువత ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా, చదువుతో పాటు క్రీడల్లో రాణించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పీహెచ్.సీ ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**బోధన్, ఆగస్టు 29 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో కలెక్టర్ టి.వి నయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వరద ముంపు నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. అనంతరం కలెక్టర్ పెగడాపల్లి గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు పంపిణీ జరిగేలా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత లేదని, రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచామని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 29(జనంసాక్షి) :** సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 263 గ్రామ పంచాయతీల పరిధిలోని 2432 వార్డులలో 4,04,209 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని , ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు.ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2432 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలోఅందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క అధికారి విధులను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 29(జనంసాక్షి) :** సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాల యా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా (పాడైన) ఉన్న పాత స్కానర్ ,ప్రింటర్ మొదలైన సామాగ్రి తొలగించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు నిలిపివేయాలి



**పెద్దపల్లి,ఆగస్టు 29(జనంసాక్షి) :** పాలకుర్తి మండలం కన్నాల శివారు సర్వే నెంబర్ 493, 494 లో సూర సంతోష్, మరికొందరు వ్యక్తులు అక్రమంగా మట్టి తరలింపు నిలిపివేయాలని కన్నాల, జిడి నగర్ గ్రామాల ప్రజలు అధికారులను కోరారు. ఈ మేరకు పాలకుర్తి తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశామని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. జెసిబిలు, ప్రోక్లెయిన్ లతో ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించకుండా పెద్ద ఎత్తున మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో మైనింగ్, రెవెన్యూ అధికారులు వచ్చి విచారణ జరిపారని అక్రమంగా మట్టి తరలింపు లెక్క తేల్చి జరిమానా వసూల్ చేయాలని గ్రామస్తులు కోరారు. సర్వే నెంబర్ 493, 494, 497 లో మట్టి తరలించడానికి ఇవ్వవద్దని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ద్వారా ప్రకటనలో అధికారులను కోరారు.

# న్యాయ వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలి

## డీఎల్ఎస్ఏ కార్యదర్శి స్వప్న రాణి




**పెద్దపల్లి,ఆగస్టు 29(జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ దేశ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి స్వప్న రాణి అన్నారు.శుక్రవారం పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ బిసి కళాశాల బాలుర వసతి గృహం–2లో డిఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వప్న రాణి మాట్లాడుతూ చట్టాల పట్ల అవగాహన లేకపోవడం వల్ల చాలామంది తమ హక్కులను కోల్పోతున్నారని, అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు.విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో తమకు,తమ కుటుంబాలకు,సమాజానికి మేలు చేయవచ్చని ఆమె సూచించారు.ఈ సదస్సు యువతలో న్యాయ స్పృహను పెంపొందించడానికి ఉద్దేశించినదని తెలిపారు.సదస్సులో పాల్గొన్న న్యాయవాదులు విద్యార్థులకు వివిధ చట్టాల గురించి వివరించారు.ముఖ్యంగా,పోక్సో చట్టం,బాల కార్మిక చట్టం, సైబర్ క్రైమ్స్,మహిళల హక్కులు,పౌర చట్టాలు వంటి వాటిపై పూర్తి అవగాహన కల్పించారు.విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్, భాను,సంకీర్తన,ఆర్.ఝాన్సీ,బర్ల రమేష్ బాబు,శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు




**పెద్దపల్లి,ఆగస్టు 29(జనంసాక్షి) :** ఆగస్టు 29 జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని గాయత్రీ విద్యానికేతన్ లో క్రీడా దినోత్సవం వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 29 నిర్వహించుకుంటాము ఈ సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ లో పిల్లలకు వాళ్ళ యొక్క జీవితంలో ఆటలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఆటలలో పాటించవలసిన నియమ నిబంధనలను దాని వలన కలిగే ప్రయోజనాలను తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులైన ఆకుల అజయ్ మరియు బట్టల మంజుల లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ సార్ కరెస్పాండెంట్ రజనీ దేవి ప్రిన్సిపల్ విజయ్ మరియు వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక పాల్గొన్నారు.

# గాయత్రి డిగ్రీ కళాశాలలో తెలుగుభాష దినోత్సవ వేడుకలు




**పెద్దపల్లి,ఆగస్టు 29(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవంను పురస్కరించుకొని తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని, ప్రాధాన్యతను విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ పాల్గొని తెలుగు తల్లి పటానికి పూలమాలను వేసి, తెలుగు భాష ఉద్యమ పితామహుడైన గిడుగు వెంకట రామమూర్తి తెలుగు గ్రాంథిక భాషను ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి వ్యవహారిక భాషలో ఉన్న అందాన్ని, మెలకువలను మరియు మాధుర్యాన్ని విద్యార్థులకు ఉపన్యాసించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ మాట్లాడుతూ తెలుగు భాష అనునది అమ్మ ప్రేమలా స్వచ్ఛమైనది మరియు అమృతం కన్న గొప్పది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు భాష గొప్పతనాన్ని వారి వారి పాటలలో మరియు ఉపన్యాసాలతో విలపించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయురాలు శ్రీవిద్య మరియు ఇతర ఉపాధ్యాయురాళ్ళు శారద, ఆమని మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రిన్సిపల్ రవీందర్ గారు బహుమతులతో అభినందించారు.

# శ్రీరాం సాగర్ కు పోటేత్తిన వరద



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 29 (జనం సాక్షి) :**శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. మంజీరా, గోదావరి నధులు ఉగ్రరూపం దాల్చడంతో ఎస్సారెస్పీ ప్రాజెక్టు కు ప్రస్తుతం 4.30 లక్షల క్యూసెక్కుల ఇనో వస్తుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద వలన ప్రాజెక్టు స్పిల్ వే వరద గేట్లు ఎత్తి గోదావరి నదిలోకి మొత్తం 5.5 లక్షల క్యూసెక్కుల వరకు నదిలో విడిచిపెట్టబోతున్నమని ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీర్ జగదీష్ తెలిపారు. ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్రెల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రాజెక్టు 39 గేట్లు ఎత్తి 5,04,455 క్యూసెక్కుల నీటిని నదిలోకి వదులుతున్నారు. ఫ్లడ్ కెనాల్ ద్వారా 12,000, ఎస్కేప్ గేట్ల ద్వారా 8000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తంగా ప్రాజెక్టు నుంచి 5,25,322 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్టు అధికారులు తెలిపారు.

# ప్రజాసమస్యల పరిష్కారంపై చొరవ చూపాలి

## పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ



**పెద్దపల్లి,ఆగస్టు 29(జనంసాక్షి) :** ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపించాలని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ అధికారులకు సూచించారు. మంగళవారం కమాన్ వద్ద గల ఆయన కార్యాలయానికి వచ్చిన ఆయన ప్రజలనుండి వినతులను స్వీకరించి తదుపరి చర్యలకోసం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ, నియోజకవర్గంలో యూరియా కొరతలేకుండా చూడాలని, యూరియాకోసం రైతులు ఇబ్బందులు పడకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. సుభాష్ నగర్ కాలనీ వాసులకోసం స్మశానవాటిక నిర్మాణం, మేర కులస్థులకు కుట్టుమిషన్లు మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు వునుకొండ శ్రీధర్ పటేల్, సజ్జాద్, భూమయ్య, కల్వల శ్రీనివాస్, రాజేష్, వునుకొండ సతీష్,తూముల శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ ఆగస్టు 29 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రం చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిశారు, వారి నాన్న పొన్నం సత్తయ్య 15వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ లోని సత్తయ్య ఘాట్ లో నివాళులు అర్పించిన మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, గుండెల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, భాను కుమార్, ఎద్దండి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్న

## రైతులు పంటలలో జాగ్రత్తలు తీసుకోవాలి



**వేములవాడ గ్రామీణం, ఆగస్టు 29 (జనం సాక్షి):** పత్తి, వరి సాగు చేసే రైతులు భారీ వర్షాలతో పంటలకు నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి సాయికిరణ్ పేర్కొన్నారు. వేములవాడ గ్రామీణ మండలంలోని కాషాయపల్లి, హనుమక్కపల్లి గ్రామాలలోని పత్తి, వరి పంట పొలాలను శుక్రవారం క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. పత్తి చేలలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని, పత్తిలో వచ్చే వేరు కుళ్ళు తెగులు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్, వరిలో అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజోలు, బ్యాక్టీరియా తెగులు నివారణకు స్ట్రెప్టోమైసిన్ పిచికారి చేయాలని సూచించారు. వర్షం ఉన్న రోజు మందులు పిచికారి చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు, రైతులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటి కోశాధికారిగా సతీష్

గోదావరిఖని, జనంసాక్షి:తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) సెంట్రల్ కమిటి కోశాధికారిగా చెల్పూరి సతీష్ నియమితులయ్యారు.సతీష్‌ను టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి నియమించారు.20 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో పనిచేశారు.విద్యార్థి నాయకునిగా..యూనియన్‌లో క్రియాశీలకంగా సతీష్ పనిచేస్తున్నారు.ఈ నియమకానికి సహకరించిన గౌరవాధ్యక్షులు కొప్పుల ఈశ్వర్‌కు, అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, కాపుకృష్ణ, సురేందర్‌రెడ్డి, మాదాసు రామమూర్తి,నూనె కొమరయ్య,పర్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్‌కు చెల్పూరి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

## 'కృష్ణవేణి'లో మాతృభాషా దినోత్సవం




**గోదావరిఖని, జనంసాక్షి:**స్థానిక కృష్ణవేణి విద్యాసంస్థలలో మాతృభాష దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ మంజుల– శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్ని భాషలు నేర్చుకున్న మాతృభాషను మరవకూడ దన్నారు.తెలుగుభాష గొప్పతనం వివరిస్తూ పిల్లలు వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, తెలుగు ఉపాధ్యాయులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్‌లో జాతీయ క్రీడాదినోత్సవం

### సీనియర్ క్రీడాకారుడు చంద్రపాల్‌కు సన్మానం




**గోదావరిఖని, జనంసాక్షి** హాకీ క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కల్యాణ్‌నగర్‌లోని ఆపిల్ కిడ్స్ స్కూల్‌లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సీనియర్ హాకీ క్రీడాకారుడు పోతుల చంద్రపాల్‌ను కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా చంద్రపాల్ మాట్లాడుతూ పిల్లలు క్రీడా మైదానాల్లో కనబడడం లేదని, క్రీడలలో రాణించడానికి దోహదం చేస్తుందని, వారు ఉన్నతస్థాయి క్రీడలలో పాల్గొని పతకాలు సాధించే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు.స్కూల్ ప్రిన్సిపాల్ గాలి సునీత మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉన్నతస్థాయి స్థానిక క్రీడాకారులను సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో తమ పాఠశాల విద్యార్థులను నైపుణ్యం కలిగిన క్రీడాకారులుగా తయారు చేస్తామని, అందుకు సీనియర్ క్రీడాకారులు తమకు సహకరించాలనికోరారు .అనంతరం పాఠశాలలో నూతనంగా నియమితులైన క్రీడా ఉపాధ్యా యుడు సుదేశ్ కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.అరుణ, అకాడమిక్ హెడ్ ఫర్జాన, ఉపాధ్యాయులు దివ్యజ్యోతి, ఎం.సుదేష్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం:ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ( ఆగస్టు 29) జనం సాక్షి** జగిత్యాల పట్టణ శుక్రవారం పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల అర్బన్ మండలం,జగిత్యాల పట్టణానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 82 వేల 200 రూపాయల విలువగల చెక్కులను ,89 మందికి కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 89 లక్షల రూపాయల విలువగల చెక్కులను,జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 52 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల,43 మందికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 43 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో %=ఋా% మధుసూదన్, ఎమ్మార్వో రామ్మోహన్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ జడ్పీటీసీ లు ఎల్లారెడ్డి,పెండెం రాములు,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,సీనియర్ నాయకులు కొలుగురి దామోదర్ రావు, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,సురేందర్ రావు, బాల ముకుందం,బాలే శంకర్,నక్కల రవీందర్ రెడ్డి,రౌతు గంగాధర్,గడ్డం నారాయణ రెడ్డి,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు,యూత్ నాయకులు,మహిళలు,రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పర్యటన విజయవంతం చేయండి



**చొప్పదండి ,ఆగస్టు 29( జనం సాక్షి):** సెప్టెంబర్ 3 వ తేదీ న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచంద్ర రావు కరీంనగర్ పర్యటనను విజయవంతం చేయాలని చొప్పదండి రూరల్ మండలం బిజెపి పార్టీ ఇన్చార్జి మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ వార్డ్ మెంబర్ సింగిల్ విండో డైరెక్టర్ చైర్మన్ వరకు ప్రతి స్థాయిలో బీజేపీ కార్యకర్తలు విజయం సాధించి ప్రాతినిధ్యం వహించాలని ప్రజలకు నరేంద్ర మోడీ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేరవేయడంలో ముందుండాలని ఇందుకు తగ్గ విధంగా సమయత్తం కావాలని కోరారు . టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల పట్ల ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని స్థానిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సింహభాగం జడ్పిచైర్మన్లు , ఎంపీపీలను గెలుచుకోబోతున్నదని ఆయన జోష్యం చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ ఫోరం మండల మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగరం అంజయ్య, గన్ను నరసింహారెడ్డి,తాటికొండ కుమార్, జక్కుల శంకర్, అంజయ్య, గుండె వెంకటేష్,ఎడ్ల సురేష్, యముండ్ల రవి, శేఖర్, సింగసాని కనకయ్య, రెడ్డి, కుక్కల అంజయ్య, గుంట ఐలయ్య , కొమ్ము రమేష్, మడ్డి పరశు రాములు, గంగారెడ్డి , తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.


## నీట మునిగినపంటలను పరిశీలించిన ఏవో



**సదాశివ నగర్ ఆగస్టు 29 (జనం సాక్షి)** మండల కేంద్రంలో నీట మునిగిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి ప్రజాపతి. మునిగిన పంటలను ప్రాథమికంగా నష్టం కోసం పరిశీలించడం జరిగింది. ఆయన వెంట ఏ ఈ ఓ కవిత పాల్గొన్నారు .తరువాత పూర్తిస్థాయి నష్టం కోసం వర్షం తగ్గిన తర్వాత పరిశీలించడం జరుగుతుంది. వ్యవసాయ అధికారి వెంట గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథనిలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. 1 కోటి 20 లక్షలు విలువచేసే మంథని మండలం 84 కల్యాణ లక్ష్మి చెక్కులతోపాటు, మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ మండలాలకు చెందిన 101 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, ఆయా మండలాల తాసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## దెబ్బతిన్న పంటలు రోడ్లు పరిశీలన




**సదాశివనగర్ ఆగస్టు 29 ( జనం సాక్షి)** : భారీ వర్షాల కారణంగా ధర్మారావుపేట గ్రామంలో దెబ్బతిన్న ఇండ్లను మరియు పునరావాస కేంద్రాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్ పరిశీలించారు. అమర్లబండ వాగు ఉధృతికి కొట్టుకపోయిన రోడ్డు కు చేపడుతున్న తాత్కాలిక మరమ్మత్తులను పరిశీలించారు . కుండపోత వర్షం కారణంగా నష్టపోయిన ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏకధాటిగా కురిసిన వర్షం ప్రస్తుతం తగ్గుముఖం పట్టడంతో గ్రామాల్లో ప్రజారోగ్యం పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులకు సూచించారు . కార్యక్ర మంలో అధికారి ఎం సంతోష్ కుమార్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జిపి సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.

## రిజిస్ట్రేషన్ల అవకతవకలపై విచారణ జరిగేనా?

**ఆర్మూర్, ఆగస్టు 29 ( జనంసాక్షి):**ప్రతి నెల ఒకటి రెండు రోజులు సబ్ రిజిస్టార్ కు సెలవు దినం,ఇంచార్జీ సబ్ రిజిస్టార్ కు మాత్రం పండగ దినంగా ఆర్మూర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం మారుతుందని ప్రజలు కోడైకుస్తున్నారు.ఇంచార్జి సబ్ రిజిస్టర్ బాధ్యతలు నిర్వహించిన రోజే కనివిని ఎరుగని రీతిలో రిజిస్ట్రేషన్లు కావడం ఇందుకు గల ప్రధాన కారణంతెలుస్తుంది.పెద్ద మొత్తంలో రిజిస్ట్రేషన్లు జరగడంలో పలువురు అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా ఉన్న డాక్యుమెంట్లను సైతం రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణలు ఉన్నాయి.వీటన్నింటిపై ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే రిజిస్ట్రేషన్లలో జరిగిన అవకతవకలు వెలుగులోకి స్థానికులు అంటున్నారు.

# బీసీలకు ఒక న్యాయం

- ఈడబ్ల్యుఎస్ వర్గాల కొక న్యాయమా
- ఇదెక్కడి ప్రజాస్వామ్య తీర్పు..?
- జిల్లా అధ్యక్షుడు పోలాస నరేందర్..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (జనంసాక్షి):** రాష్ట్రంలో 50 శాతం రిజర్వేషన్లు దాటోద్దంటే, 2019 లో ఈడబ్ల్యూఎస్ వర్గాలకు10 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది కేంద్రమే కదా.. బీసీలకు ఒక న్యాయం.. ఈడబ్ల్యూఎస్ వర్గాల కొక న్యాయమా అని బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయంగా,చట్టబద్ధంగా పలుమార్లు రిజర్వేషన్లను ఇస్తామన్న సిఎం,పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తాం అనడం సరైనది కాదన్నారు. ఎన్నికలు జాప్యం అయిన సరే,చట్టబద్ధ రిజర్వేషన్లు కావాలన్నారు. 90 రోజులకు మించి రాష్ట్రపతి వద్ద ఫైల్ పెండింగ్లో ఉండద్దన్న సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా,కోర్టు ధిక్కరణ క్రింద సుప్రీంకోర్టు కెళుటకు జాప్యం వద్దన్నారు.నేడు రాష్ట్ర కేబినెట్లో జరుగనున్న అసెంబ్లీలో కోర్టు ధిక్కరణ క్రింద సుప్రీంకోర్టుకు వెళ్ళేలా నిర్ణయించండన్నారు. రిజర్వేషన్లను జాప్యం చేస్తే బీసీల ఆగ్రహానికి పలు పార్టీలు గురి కావలసి వస్తుందన్నారు. రిజర్వేషన్లకు అడ్డుపడుతూ, ఎన్నికలు జాప్యం కావడంవల్ల గ్రామాల అభివృద్ధి కుంటు



పడుటకు కారకులైన పార్టీలకు, నేతలకు బీసీ వర్గాలు బుద్ధి చెప్పడం ఖాయ మన్నారు. 50 శాతం రిజర్వేషన్లు మించవద్దని సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, 2019 లో 9 శాతం లేని ఈడబ్లూఎస్ వర్గాలవారికి 10 శాతం రిజర్వేషన్లను ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఎలా ఇచ్చిందో అర్థం కావడం లేదని,56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించుటకు కేంద్ర ప్రభుత్వం నాన ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను ఆమోదించి,వేరు వేరుగా బిల్ నెంబర్ 3,బిల్ నెంబర్ 4 లను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, అసెంబ్లీ సాక్షిగా డిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తా నని నిండు సభలో మాటిచ్చి, అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకెళ్ళకుండ,కాంగ్రెస్ పార్టీ నాయకు లను, పలువురు మంత్రులను, ప్రజాప్రతి నిధులను డిల్లీకి తీసుకెల్లి ప్రధానిని, రాష్ట్రపతిని కలవకుండా ధర్నా చేసి సిఎం వట్టి చేతులతో రాష్ట్రానికి చేరుకోవడం బాధాకరమన్నారు.రాష్ట్ర బీజేపీ నేతలు,కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుల ఆమోదానికి సహకరించడం లేనందున, కలిసొచ్చే పార్టీలతో,బీసీ వర్గాలతో, మేధావు లతో, సామాజికవేత్తలతో, న్యాయ నిపుణులతో, మేధావి వర్గాలతో ఢిల్లీని దిగ్బంధం చేయాల న్నారు. రాష్ట్రం నుండి రాష్ట్రపతికి పంపిన బిల్లులు 90 రోజుల కంటే ఎక్కువ రోజులు పెండింగ్లో ఉండరాదని సుప్రీం కోర్టు తీర్పు మేరకు ,బీసీ బిల్లులు కేంద్రానికి పంపి సుమారు 4 నెలలు కావస్తున్నందున,నేడు జరుగనున్న క్యాబినెట్లో, అసెంబ్లీలో తీర్మానం చేసి,సుప్రీం కోర్టును ఆశ్రయించి, చట్టబద్ధంగా, ఎన్నికలు జరిపించాలన్నారు. కేంద్రం మెడలు వంచి రిజర్వేషన్లను సాధిస్తామన్న కాంగ్రెస్ పార్టీ మీరే పార్టీ పరంగా రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపితే నవ్వుల పాలవుతారన్నారు.మాట తప్పిన వారవుతారన్నారు.పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తే బీసీ వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.



## మానేరులో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీం

దాటుతున్న క్రమంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య బుధవారం గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, నీటి పారుదల, మత్స్య శాఖ అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎగువ మానేరు ప్రవహించే మండలాల్లోని చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు, కల్వర్టులు ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని సూచించారు. నర్మాల నుంచి గంభీరావుపేట వరకు, గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేట వరకు, మల్లారెడ్డిపేట నుంచి ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ వరకు, వెంకటాపూర్ నుంచి సిరిసిల్ల వరకు, సిరిసిల్ల నుంచి మధ్య మానేరు రిజర్వాయర్ వరకు వెతకాలని ఒక్కో ప్రాంతానికి ఐదుగురితో కలిపి ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారు. ఈ టీమ్ సభ్యులు వెంటనే తమ విధి నిర్వహణను మొదలు పెట్టాలని ఆదేశించారు.

# శుక్రవారం సభలో కలెక్టర్



- ఆరోగ్య మహిళా కార్యక్రమాన్నీ మహిళలు వినియోగించుకోవాలి
- మండల వైద్యాదికారికి కలెక్టర్ ప్రశంస
- పదవి విరమణ వయస్సులో సైతం సిడిపిఓ శ్రీమతి ఎంతో చురుకు
- మహిళలు ఆరోగ్యవంతులుగా విద్యావంతులుగా ఉండాలి - కలెక్టర్

**శంకరపట్నం ఆగస్టు29 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం వంకాయ గూడెం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ పమేలసత్పత్తి శుక్రవారం సందర్శించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రంలోని శుక్రవారం సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని వినియోగించుకొని మహిళలంతా ఆరోగ్య వంతులుగా ఉండాలని ఆకాంక్షించారు. మహిళలకు విద్యా ఎంతగానో అవసరమని వారు చదువుకోవడం వల్ల కుటుంబం చైతన్యవంతం అవుతుందని పెర్కొన్నారు.

**మండల విద్యాధికారికి కలెక్టర్ కితాబ్**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గొట్టే శ్రావణ్ ను జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి కితాబిచ్చారు. ఒక సాధారణ అంగన్వాడీ కార్యకర్త కొడుకు అయినా శ్రావణ్ ఈ మండలానికి వైద్యాధికారిగా ఉన్నాడని, సాధారణ కుటుంబం నుంచి వచ్చిన శ్రావణ్ మండల వైద్యాధికారిగా ఉండడం అభినందనీయమన్నారు. కింది స్థాయి నుంచి వచ్చిన సేవా గుణం కలిగి అతని వైద్య సేవ మండల ప్రజల వినియోగించుకోవాలని సూచించారు.

**సిడిపిఓ శ్రీమతి ఎంతో చురుకు**

ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీమతి ఈనెల చివరన పదవి విరమణ పొందుతున్నారని అయినా ఇప్పటికీ తాను ఎంతో చురుకుగా పనిచేయడం అభినందనీయమని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ చందు, మండల రెవెన్యూ అధికారి కే.సురేఖ, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం

### జిల్లా అధ్యక్షుడిగా రాగుల వెంకటేశం



**కథలాపూర్, ఆగస్టు 29 (జనంసాక్షి)** జగిత్యాల జిల్లా అధ్యక్ష పదవి ఎలక్షన్లలో గురువారం రోజున కొత్త విజయభాస్కర్ ఆల్ ఇండియా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేరకు రేండ్లలచ్చయ్య స్టేట్ సెక్రెటరీ రౌతు కొమురయ్య కరీంనగర్ డిస్ట్రిక్ట్ జాయింట్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆల్ ఇండియా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా రాగుల వెంకటేశం ఎన్నుకోవడం జరిగింది జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘ తెలంగాణ జనరల్ సెక్రెటరీగా నర్మట గౌతమ్ ని ఎన్నుకోవడం జరిగింది.

## భార్యను హత్య చేసిన ఘటనలో భర్తకు జీవిత ఖైదు, 2500 రూపాయల జరిమాన!

**కీలక తీర్పును వెలువరించిన ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి శ్రీమతి రత్న పద్మావతి...**

**నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు..**

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్..**

**రాయికల్ ఆగస్టు 29(జనం సాక్షి):** రాయికల్ పట్టణానికి చెందిన అరిపల్లి సత్తయ్య, సుధారాణి భార్యా భర్తలు వీరికి ఇద్దరు కుమారులు. సత్తయ్య ఇంటి వద్ద ఉంటూ ఏ పని చేయకుండా నిత్యం భార్యను వేధిస్తూ ఉండేవాడు. ఇదే విషయంలో భార్యాభర్తలకు తరచూ గొడవలు కావడం జరిగింది. ఈ యొక్క గొడవల కారణంగా సుధారాణి ఇంట్లో నుండి వెళ్లిపోయి వేరే దగ్గర కిరాయి ఉంటూ జీవనం కొనసాగించేది. సుధారాణి తన కొడుకుల బాగోగులు చూసుకుంటూ ఉండేది ఇది నచ్చని సత్తయ్య, సుధారాణి కి కిరాయి ఉంటున్న ఇంటికి వెళ్లి గొడవను సృష్టిస్తూ, ఎలాగైనా చంపుతాను అని బెదిరిస్తూ ఆమెను చేతితో కొట్టేవాడు. సుమారు 5 నెలల అనంతరం కిరాయి ఇంటిని కాలి చేసి తన సొంత ఇంట్లో భర్తతో వేరుగా ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేది. తేదీ 16-8-2020 రోజున సాయంత్రం 4 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ కాగా సత్తయ్య సుధారాణిని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో పదునైన ఆయుధంతో సుధారాణి గొంతు కోసి హత్య చేయడం జరిగింది. మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఆరోగ్యం నిందితుని పై కేసు నమోదు చేయగా రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఇన్వెస్టిగేషన్ చేసి చార్జీ షీట్ దాఖలు చేసి నిందితుడు సత్తయ్య వయస్సు 57 సంవత్సరాలు ను కోర్టు లో హాజరుపరచగా సాక్షులను విచారించిన ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ %ఽ% సెషన్స్ జడ్జి శ్రీమతి రత్న పద్మావతి నిందితునికి జీవిత ఖైదు తో పాటు 2500/- జరిమానా విధిస్తూ ఈరోజు తీర్పును వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ...సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## భూషణరావుపేట రైతులు ఏయ్, డి ఈ, కథలాపూర్ ఎస్సై కి కి ఫిర్యాదు



**కథలాపూర్ ఆగస్టు 29 (జనం సాక్షి)**

కథలాపూర్ మండలంలోని భూషణ్రావుపేట గ్రామ రైతులు పెద్దమనుషులు శుక్రవారం రోజున కథలాపూర్ మండలంలోని ఏ ఈ, డి ఈ కథలాపూర్ మండల ఎస్ఐకి ఫిర్యాదు చేయడం జరిగింది. భూషణరావుపేట సరిహద్దు అయినా కమ్మరపల్లి మండలం కొనాపూర్ రాళ్ల వాగు ప్రాజెక్టు కుడి కాలువ తెంపడం జరిగింది. కాలువ తెంపిన వారి పేర్లు బడాల లక్పత్ రెడ్డి, భూక్యా విజయ్ నాయక్, కోనాపూర్ గ్రామమైన వీరు వీరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఫిర్యాదులో పాల్గొన్న రైతులు మాజీ ఎంపిటిసి కొండ ఆంజనేయులు గడ్డం శేఖర్ రెడ్డి ముసుకృష్ణ గడ్డం శ్రీనివాసు శేఖర్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.